అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ..

జంగ్ తెలంగాణ 2023

మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం



ప్రచారంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తున్న నేతలు

బోడుప్పల్: మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి, 15వ డివిజన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మగౌడ్ అన్నారు. బోడుప్పల్ 15వ డివిజన్ రాజలింగం కాలనీ ఫేస్–2లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. బోడుప్పల్‌లో ఎన్నో సమస్యలున్నాయని, వాటిని మంత్రి చామకూర మల్లారెడ్డి పట్టించుకోకుండా కేవలం రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో మల్లారెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శారద కిషన్, రామకృష్ణ కాలనీ అధ్యక్షుడు కొండలరావు, కాలనీవాసులు విష్ణు, చంటి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి



మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేశ్ యాదవ్

బోడుప్పల్: బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీఆర్ఎస్ మహిళా నాయకురాలు చామకూర ప్రీతిరెడ్డి అన్నారు. 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో మల్లయ్యనగర్ పార్కు వద్ద శుక్రవారం మహిళలతో నిర్వహించిన మహిళా సదస్సు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో కాలంగా రా చెరువు సమస్య ఉండగా స్థానిక కార్పొరేటర్ సహకారంతో బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని మరోసారి మంత్రి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ తరఫున నర్సింహారెడ్డి నామినేషన్



బోడుప్పల్: బోడుప్పల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 17వ డివిజన్ కార్పొరేటర్ పోగుల నర్సింహరెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేశారు. కీసర ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేయగా ఆయనను తోటకూర అజయ్ యాదవ్, తోటకూర అశోక్ యాదవ్ బలపర్చినట్లు వెల్లడించారు.

ఉప్పల్ బీజేపీ రెబర్ అభ్యర్థిగా బలవంత చారి నామినేషన్



ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ రెబల్ అభ్యర్థిగా ఉప్పొజు బలవంత చారి నామినేషన్ దాఖలు చేసారు. కొన్నాళ్లుగా ఉప్పల్ బీజేపీ టికెట్ ఆశించిన బలవంత చారి చివరకు టికెట్ రాకపోవడంతో శుక్రవారం బీజేపీ రెబల్ అభ్యర్థిగా తన నామినేషన్‌ను రాష్ట్ర విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు లాల్ కోట వెంకటచారితో కలిసి వేశారు.

ఉప్పలో 64 నామినేషన్లు, 37 మంది అభ్యర్థులు

ఉప్పల్: ఉప్పల్ ఎన్నికల కార్యాలయంలో నామినేషన్ చివరి రోజు 30 నామినేషన్లను వేశారు. చివరి రోజు శుక్రవారం వరకు 64 నామినేషన్లు వచ్చాయి. అందులో 37 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇందులో స్వతంత్ర అభ్యర్థులతోపాటు వివిధ జాతీయ పార్టీల, ఇతర పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నామినేషన్‌లకు చివరి రోజు కావడం అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి ఎన్నికల కార్యాలయంలో క్యూకట్టారు. శుక్రవారం రాత్రి వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగింది.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



మల్లాపూర్: నాచారం సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల చైర్మన్ ఉదయ్ కుమార్, డైరెక్టర్ విద్యా ప్రవంతి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విద్యా ప్రవంతి మాట్లాడుతూ.. వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. ఫుడ్ ఫెస్ట్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని అనాథ పిల్లలకు అందిస్తామని తెలిపారు.

రవీంద్రభారతిలో దీపావళి వేడుకలు



కాప్రా: ఈసీఐఎల్‌లోని రవీంద్రభారతి స్కూల్‌లో శుక్రవారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ లలిత, విద్యార్థులతో కలిసి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులు పర్యావరణాన్ని కాపాడటం కోసం ఈకో ఫ్రెండ్లీ దీపావళి జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

ఉప్పల్: పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్‌లో నివాసం ఉండే శ్రీనివాస్ రోజు కూలి. ఇతడి కుమారుడు ఓంప్రకాశ్(15) స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు కూలికి వెళ్లడంతో ఇంట్లో చీరతో ఉరి వేసుకుని మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రచారంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: ఉప్పల్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి స్థానిక నేతలు, కాలనీ సంఘాల ప్రతినిధులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఉప్పల్‌లోని హనుమసాయినగర్, సూర్యానగర్, లక్ష్మారెడ్డి కాలనీ, సరస్వతినగర్, రాజ్‌నగర్, విజయపురి కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పలువురు చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఒకచోట ఇస్త్రీ చేస్తూ, మరో చోట పండ్లు అమ్ముతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత అరిటికాయల భాస్కర్, మేకల మధుసూదన్‌రెడ్డి, ఆకుల మహేందర్, బింగి భరత్, పిల్లి నాగరాజు, ఎలుగేటి మోహన్‌రెడ్డి, గడ్డం పాపిరెడ్డి, గోరిగే ఐలేష్, మహిళా నేతల తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ బూత్ కమిటీ సభ్యుల శిక్షణ శిబిరం..

చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శిక్షణ శిబిరానికి నియోజకవర్గ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరైన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికీ బీఆర్ఎస్ మేనిఫెస్టో అందాలని సూచించారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పల్లె నర్సింగరావు, నెర్రం భాస్కర్ గౌడ్, పల్లె రాజ్‌కుమార్, జెల్లి మోహన్, పిట్టల నరేష్, గోపు సదానంద్, కోల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచిన ఘనత కేసీఆర్‌దే..

మల్లాపూర్: పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ అన్నారు. శుక్రవారం పారిశుద్ధ్య కార్మికుల పని సమయం పూర్తయినా తర్వాత సాయిజెన్ శేఖర్ వారితో సమావేశమయ్యారు. బండారి లక్ష్మారెడ్డికి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం...

మల్లాపూర్: రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారంలోకి రావడం ఖాయమని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడ, అశోక్‌నగర్, నెహ్రూనగర్ కాలనీలలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అర్థరహిత విమర్శలు చేస్తున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులు నాగేశ్వర్‌రావు, సుధాకర్, వీరయ్య, రమేష్, చలపతి, అంజయ్యలు కార్పొరేటర్ సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. వారికి దేవేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శుక్రవారం ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఇటీవల మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారంలో ప్రమాదవశాత్తు స్వల్ప గాయాలు కావడంతో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆయనను పరామర్శించారు.





ఉప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, స్థానిక నేతలు



మంత్రి కేటీఆర్‌తో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న సాయిజెన్‌శేఖర్



మర్రిగూడలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



చిలుకానగర్ డివిజన్‌లో బూత్ కమిటీ శిక్షణ శిబిరంలో రావుల శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల గీత

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

హబ్సిగూడ: హబ్సిగూడలోని సుప్రభాత్ హోటల్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. ఎనిమిది ఏళ్లయినా ఎన్నికల హామీని అమలు చేయకుండా చోద్యం చూస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగల పట్ల తన వైఖరిని మార్చుకోవాలన్నారు. కోర్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్, డాక్టర్ మల్లేష్, కోర్ర శంకర్, పొట్టపెంజర రమేష్, సాలేంద్ర బాబురావు, బంగారి శ్రీను, చింత బాబు, క్యాదశి మోహన్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు కొల్లూరి వెంకట్, వరిగడ్డ చందు, జీవన్, ధర్మారపు శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు




శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ కళ్యాణ్‌కుమార్

బోడుప్పల్: కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు జన్మదిన వేడుకలు శుక్రవాం ఆర్. కన్వెన్షన్‌లో జరగ్గా పలువురు కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహరెడ్డి, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, ఫెడరేషన్ అధ్యక్షులు చెంచల నర్సింగ్‌రావు తదితరులున్నారు.

నకిలీ వైద్యుడి గుట్టురట్టు

మేడిపల్లి: ఓ నకిలీ వైద్యుడి గుట్టును రట్టు చేశారు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘునాథ స్వామి. వివరాలు.. ఏడాది కాలంగా పీర్జాదిగూడ 8వ డివిజన్‌లో సుకుమార్ అనే వ్యక్తి ఫేక్ సర్టిఫికేట్లతో ఓ మినీ క్లీనిక్‌లో పలువురికి వైద్యం అందిస్తున్నాడు. మోసం చేస్తున్న అతడిని స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా వైద్య అధికారి విచారణ జరిపి శుక్రవారం క్లీనిక్‌ను సీజ్ చేశారు. జిల్లా వైద్యాధికారి రావడం గమనించి, లోపలే ఉండి ఇతర ప్రాంతాల్లో ఉన్నానని నమ్మించే ప్రయత్నం చేశాడు. అతడిని బయటకు తీసుకువచ్చి క్లీనిక్‌ను సీజ్ చేశారు. డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ నారాయణ, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ సౌందర్యలత ఉన్నారు.





అందరికీ అండగా ఉంటానంటూ..



చిలుకానగర్ డివిజన్ నుంచి భారీగా కాంగ్రెస్‌లో చేరుతున్న ముస్లిం మైనార్టీ నేతలు



జోరుగా మందముల పరమేశ్వర్‌రెడ్డి ప్రచారం

- ప్రచారంలో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి
- బార్ అసోసియేషన్‌కు సొంత భవనం నిర్మిస్తాం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేక రక్షణ చట్టం
- ఉప్పల్‌లో న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో..
- మైనంపల్లి, మందముల పరమేశ్వర్‌రెడ్డి హామీ



సమావేశంలో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు, ఉప్పల్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజస్థాన్ తరహాలో న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు ఉప్పల్ నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అడ్వకేట్లు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్–మల్కాజిగిరిలో బార్ అసోసియేషన్‌కు సొంత భవనాన్ని నిర్మించేందుకు చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో న్యాయవాదులంతా కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారు కోరారు. అందుకు వారు తమ సంపూర్ణ మద్దతును ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు.

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో..

డా.ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో ఈసీఐఎల్‌లో ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి శుక్రవారం ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పరితపించే ట్రేడ్ యూనియన్ నేతలతో కలిసి ప్రచారం చేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని, అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన ముస్లింలు

చిలుకానగర్ డివిజన్‌లో పలువురు ముస్లిం మైనార్టీ నేతలు రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరారు. వీరిని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా ఉప్పల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం నడుస్తోందన్నారు. పరమేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే అవినీతిరహిత పాలను అందిస్తామన్నారు. స్థానికంగా అందుబాటులో ఉండే వారికే ప్రజలు పట్టం కట్టబోతున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు పథకాలకు ఆకర్షితులై అనేక మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్ కుమార్ అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెమలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పీజీ సుదర్శన్, సురేష్‌గౌడ్, మహేష్ నాయక్, పంజాల శ్రీనివాస్, ప్రవీణ్.తదితరులు ఉన్నారు,



ఉత్సాహంగా ప్రచారంలో దూసుకుపోతున్న పరమేశ్వర్‌రెడ్డి



ఈసీఐఎల్‌లో ట్రేడ్ యూనియన్ నేతలతో కలిసి ప్రచారం చేస్తున్న పరమేశ్వరెడ్డి తదితరులు



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న నెమలి అనిల్ కుమార్